# చరిత రాసిన

# కమ్మవారు

మొదటి భాగము

తప్పు పాటలు పాడబోకుము
తప్పు మాటలు చెప్పబోకుము
తప్పు కథలను చదువబోకుము
తప్పు దారుల ద్రొక్కబోకుము
వ్రాత కథలను తెలిసి చదువుము
పాట పాడుము పరులు మెచ్చగ
కల్ల వ్రాతలు తొలగబుచ్చుము
కల్ల కథలను బులిమిపుచ్చుము
తెలుగు బిడ్డా! తెలుగు చరితను
నేటికైనను తెలుసుకోరా!

డా॥ సూర్యదేవర రవికుమార్

# కవిత వ్రాసిన కమ్మవారు

మొదటి సంపుటము

సూర్యదేవర రవికుమార్

**కవిత వ్రాసిన కమ్మవారు**
సూర్యదేవర రవికుమార్

సర్వస్వామ్యములు రచయితవి

ప్రతులు : 1000

2012 ఉగాది

వెల : రూ. /-

ప్రాప్తిస్థానము

.
.

ముద్రణ

గుంటూరు
ఫోన్ : .

# కృతజ్ఞతలు

1983 ప్రాంతంలో విజయవాడ నుండి 'కమ్మవెలుగు' పత్రిక వెలువడుతున్నప్పుడు ఆ పత్రిక కోసం ప్రాచీనులైన కావ్య కృతిపతులైన కొందరు కమ్మవారిని గురించి వ్రాయటం జరిగింది. ఆ తరువాత 'కమ్మమిత్ర' పత్రిక కోసమూ ఈ కృషి కొనసాగింది. 1990లో కమ్మ కుల పత్రికగా 'దీప్తి' ని నిర్వహిస్తున్నప్పుడు కమ్మ కవులను గూర్చి వ్రాయటం ప్రారంభించాను. పై పత్రికలు మఖలో పుట్టి పుబ్బలో కనుమరుగయ్యాయి. అయినా నా కృషి అప్పటి కొల్లూరు, భట్టిప్రోలు గ్రంథాలయాధికారులు శ్రీ కొడాలి గోపాలరావు, శ్రీ సుఖవాసి గోవర్ధనరావు గారల ప్రోత్సాహంతో నత్తనడకనైనా కొనసాగింది. దాని ఫలితంగానే తుమ్మల సీతారామమూర్తి గారి రచనలపై సమగ్ర పరిశీలనతో 7 వ్యాసాలు రచించటం అవి వారి కుమారుని ఆదరణతో 'అజరామర వాఙ్మయమూర్తి–తుమ్మల సీతారామమూర్తి' అన్న గ్రంథంగా వెలువడటం జరిగింది. ఈ సమయంలోనే శ్రీ వెలగా వెంకటప్పయ్య గారి ప్రోత్సాహంతో కమ్మ కవుల వివరాలను కొంత సేకరించటం జరిగింది. దాని ఫలితంగా 'తెలుగు కవితారంగంలో కమ్మవారు' అన్న పెద్ద వ్యాసాన్ని రచించటం, అది 'కమ్మవెలుగు' పత్రికలో ధారావాహికగా రావటం జరిగింది. అయితే అది సమగ్రంగా లేకపోవటంతో దానికి సమగ్రతను కలిగించాలనే సంకల్పంతో 2004వ సంవత్సరం నుండి ఈ కృషి మళ్ళీ కొనసాగింది. ఇందుకు గుంటూరులోని పుస్తక ప్రేమికులు, వేలాది గ్రంథాల సేకర్త మాన్యశ్రీ లంకా సూర్యనారాయణ గారు పూర్ణ సహకారాన్ని అందించారు. పుస్తక సేకరణ విషయమై వారిది తీరని తపన. వారివద్ద నేను ఊరూ పేరూ ఎరుగని ఎందరో కమ్మ కవుల గ్రంథాలు లభించాయి. ఇదే సమయంలో శ్రీ నాగభైరవ కోటేశ్వరరావు గారి ప్రోత్సాహమూ లభించింది. గుంటూరులోని జిల్లా గ్రంథాలయ సంస్థలోను, ప్రభుత్వ ప్రాంతీయ గ్రంథాలయంలోను మరికొంత సమాచారం లభించింది. అయితే ఎందరో కవుల విషయంలో సమగ్ర సమాచారం లభించలేదు. సుమారు 40, 50 సంవత్సరాల క్రితం గతించిన కవులను గూర్చి వారి జన్మస్థలాలలో విచారించినా వారి వ్యక్తిగత సమాచారం గాని, అలభ్య గ్రంథాలు గాని లభించనేలేదు. దురదృష్టవశాత్తు ఆయా కమ్మ కవుల వారసులకు కవితాభిమానం లేకపోవటం, ఇప్పటి వారి కుటుంబ సభ్యుల చిరునామాలు లభించకపోవటం, లభించిన సందర్భాలలో కూడా వారు వారి తాత/తండ్రుల గూర్చి, వారి గ్రంథాలను గూర్చి చెప్పలేకపోవటంతో కొందరి విషయంలో అసంపూర్తి సమాచారాన్నే ఇవ్వవలసి వచ్చింది.

గ్రంథ సేకరణలోను, ఆయా కవుల వివరాలు సేకరించటంలోనూ పెద్దలు, మిత్రులు అనేకులు సహకరించారు. శ్రీయుతులు మండవ శ్రీరామమూర్తి గారు (విజయవాడ), బోడేపూడి చిరంజీవిరావు గారు (విజయవాడ), అరిశెట్టి సాయిప్రసాద్ గారు, ధనేకుల వెంకటేశ్వరరావు గారు, సంగ్రామ్ గారు, పెద్ది సాంబశివరావు గారు – గుంటూరు, ఇంకా ఎందరో ఈ విషయంలో సహకరించారు. అందరికీ కృతజ్ఞతలు.

ఆంధ్ర సాహితీలోకం, ముఖ్యంగా సాహిత్య పరిశోధకులు ఈ గ్రంథాన్ని సమాదరిస్తారని విశ్వసిస్తున్నాను. కాకతీయుల కాలం నుండి క్రీ.శ. 1910 వరకు జన్మించి కవిపోషకులైన, కవిత వ్రాసిన కమ్మవారిని గురించినదీ మొదటి సంపుటము.

**–సూర్యదేవర రవికుమార్**

గుంటూరు
– –2012

# విషయసూచిక


పుట

ప్రస్తావన 1

**కవి పండిత పోషకులు**

1. గన్నమనాయకుడు 7
2. దాసరి చినగంగన 9
3. గోళ్ళ పెదరామ చినరామ భూపాలురు 12
4. అడపా నారప్ప 16
5. రావెళ్ళ లింగభూపాలుడు 19
6. చిఱుమామిళ్ళ పాపయ 30
7. వాసిరెడ్డి వెంకటాద్రినాయుడు 37
8. వెలిచేటి గురురాయుడు 43
9. వాసిరెడ్డి రామలింగభూపాలుడు 48
10. వాసిరెడ్డి భవానీ ముక్తీశ్వరనాయుడు 50
11. వాసిరెడ్డి వెంకటలక్ష్మీనృసింహనాయుడు 52
12. వాసిరెడ్డి చంద్రమౌళీశ్వర ప్రసాద్ 55

**కవిత వ్రాసినవారు**

1. జాయప నాయకుడు 57
2. కాకతి ప్రతాపరుద్రుడు 59
3. సాయప వేంకటాద్రి నాయకుడు 61
4. చిఱుమామిళ్ళ సుబ్రహ్మణ్య కవి 69
5. వాసిరెడ్డి వెంకట సుబ్బదాసు 77
6. మేకా బాపన్న 83
7. పాటిబండ్ల వీరయ్య 83
8. నాగినేని వెంకటప్పయ్య 86
9. పుతుంబాక సీతారామయ్య 90
10. కావూరి గోపదేవ్ 92
11. త్రిపురనేని రామస్వామి చౌదరి 94
12. జంగా హనుమయ్య చౌదరి 120
13. వడ్లమూడి వెంకటరత్నము 126
14. ఇనగంటి పున్నయ్య చౌదరి 128
15. వడ్లపట్ల రామచంద్రయ్య చౌదరి 133
16. జంపాల వేంకట నృసింహము 135
17. పాటిబండ్ల వెంకట్రామయ్య చౌదరి 137
18. యలమంచి అప్పయ్య 138

పుట

19. వెలగపూడి దానయ్య చౌదరి 140
20. చలసాని లక్ష్మీనారాయణవర్మ 142
21. కొత్త శ్రీరాములు 146
22. పుతుంబాక శ్రీకృష్ణయ్య 147
23. కొత్త భావయ్య చౌదరి 150
24. గొర్రెపాటి వెంకటసుబ్బయ్య 153
25. బోడేపూడి వేంకటరావు 154
26. కొసరాజు బసవయ్య 166
27. వాసిరెడ్డి వేంకటసుబ్బయ్య 168
28. బోడేపూడి శ్రీరాములు 174
29. తుమ్మల సీతారామమూర్తి 176
30. డా॥ అడుసుమల్లి నారాయణరావు 218
31. క్రొత్త జగ్గయ్య చౌదరి 220
32. కోగంటి దుర్గామల్లికార్జునరావు 223
33. పైడి లక్ష్మయ్య 226
34. కొసరాజు రాఘవయ్య చౌదరి 231
35. తాళ్ళూరి రాఘవయ్య 241
36. దుగ్గిరాల బలరామకృష్ణయ్య 243
37. కుఱ్ఱా వేంకటసుబ్బారావు 244
38. కర్నాటి భద్రయ్య 246
39. త్రిపురనేని చలమయ్య 248
40. త్రిపురనేని ప్రసాదరావు 248
41. మిక్కిలినేని పరంధామయ్య 249
42. చిఱుమామిళ్ళ విజయపార్థసారథి 251
43. శాఖమూరు అనంతపద్మనాభప్రసాద్ 252
44. పాములపాటి బుచ్చినాయుడు 255
45. కొత్త సత్యనారాయణ చౌదరి 257
46. వెలువోలు సీతారామయ్య 263
47. ముక్కామల రాఘవయ్య 265
48. నార్ల వెంకటేశ్వరరావు 267
49. ఎర్నేని శేషమాంబ 272
50. సుంకర సత్యనారాయణ 273
51. యడ్లపల్లి దేవయ్య చౌదరి 276
52. జాస్తి వేంకట నరసయ్య 282
53. లింగుట్ల కోనేటప్ప 285

# ప్రస్తావన

‘కమ్మ’ పదం మొట్టమొదట ఆంధ్రదేశంలోని ఒక భూభాగాన్ని సూచించేదిగా ఏర్పడినది. కమ్మ కరతమని, కమ్మ రాష్ట్రమని, కమ్మ విషయమని, కమ్మ క్షితి యని, కమ్మనాడు అని అది కాలక్రమంలో పేర్కొనబడింది. ప్రాచీన శాసనాధారాలను బట్టి కమ్మనాడు ఇప్పటి గుంటూరు జిల్లాలోని నరసరావుపేట, బాపట్ల తాలూకాలు, ఒంగోలు జిల్లాలోని ఒంగోలు, మార్కాపురం తాలూకాలు విస్తీర్ణంగా గల ప్రాంతంగా చరిత్రకారులు నిర్ణయించారు[1]. ఇది చాలా ప్రాచీనమైన భూభాగము. ఇదే ఈనాటి అనేక కమ్మ కుటుంబాల పూర్వీకుల తొలి నివాస ప్రాంతం. “కృష్ణాతీరమునఁ బేర్వెలయు కమ్మకొలమువారు ప్రాయికముగా రెండువేలేండ్లనాఁడు బౌద్ధధర్మ పరిపాలకులయి విఖ్యాతిగన్న కర్మరాష్ట్రీయులే యగుదురని నా నమ్మకము” అని వేటూరి ప్రభాకరశాస్త్రిగారు వ్రాశారు[2]. గుండ్లకమ్మ, పేరకమ్మ వంటి నదీవాచకాలను బట్టి కమ్మ శబ్దం జలసూచకమని పండితులు భావిస్తున్నారు. ఇది జలాధారమైన వ్యవసాయ వృత్తికి కమ్మవారే తొలి వారసులన్న అభిప్రాయానికి దోహదపడుతుంది. ఈనాటికి కూడా కమ్మవారు సేద్యం కోసం నూతన జలాధారక్షేత్రాలను అన్వేషించు కొంటూ వలసలు వెళ్ళటం దీనిని ధ్రువపరుస్తుంది.

కమ్మ పదం కులవాచకంగా క్రీ.శ. 7వ శతాబ్ది నాటికి ప్రసిద్ధిలోనికి వచ్చింది. ఆ శతాబ్దికి చెందిన గుంటూరు జిల్లా అయ్యంగారిపాలెం శాసనంలో ‘కమ్మ కులం’ పేర్కొనబడినట్లు అయ్యంకి వేంకటరమణయ్య సన్మాన సంచిక పుట 467 లో ఉటంకించబడింది. క్రీ.శ. 11వ శతాబ్దంలో నివసించిన బడబానల భట్టు అప్పటికి గల కమ్మవారి ఇళ్ళ పేర్లను సేకరించినట్లు కొడాలి లక్ష్మీనారాయణగారి వ్రాత[3].

1 ప్రాచీనాంధ్ర చారిత్రక భూగోళము, కుందూరి ఈశ్వరదత్తు రచన, అకాడమీ ప్రచురణ, 1979, పుట 68.

2 తుమ్మల సీతారామమూర్తిగారి ‘ధర్మజ్యోతి’ లఘుకావ్యానికి వేటూరివారి పీఠిక.

3 విస్తృత ఆంధ్ర నాయకుల చరిత్ర, 1957, పుట 27.

క్రీ.శ. 1149 నాటి శనిగరం శాసనాలలో 'కమ్మకులాభరణుడైన మేడ క్షేత్రరసు' పేర్కొనబడ్డాడు[4]. మరొక శాసనములో దండనాయక మండవరసరు 'కమ్మ కులాభరణుడు' గా చెప్పబడ్డాడు[5]. ఈకాలానికే చెందిన కమ్మ కులస్థులైన బ్రాహ్మణుల గురించి, కమ్మవారిలో చేరిన వైశ్యుల గురించి శాసన సాహిత్యాధారాలు లభిస్తు న్నాయి[6].

క్రీ.శ. 19, 12 శతాబ్దాల నాటికి ఆంధ్రదేశంలో కులాలకు ఒక స్పష్టమైన రూపురేఖలు ఏర్పడినట్లు చరిత్ర తెలుపుచున్నది. ఇప్పటి కమ్మవారి పూర్వీకులు క్షాత్రధర్మం ప్రధానంగా గలిగి ఆయుధోపజీవులై భూకామందులై జీవితాలు గడిపినట్లు చరిత్రలో కన్పిస్తుంది. గరిడీలలో సాములు నేర్చి యుద్ధవిద్యలో ఆరితేరి సాధారణ సైనికుల స్థాయి నుండి సైన్యాధ్యక్ష పదవుల వరకు ఎదిగినవారు కొందరైతే, దుర్గాధ్యక్షులుగా రాజ్య పాలకులుగా ప్రఖ్యాతి పొందినవారు మరికొందరు. ఇతరులు భూమాతను నమ్ముకొని సేద్యపు వృత్తిని అవలంబించారు. రాచకొలువులలో గల వారు పండితజనుల సాహచర్యం వలన విద్యావంతులై వన్నెకెక్కగా పల్లెపట్టుల గల వ్యవసాయదారులకు విద్యాగంధం కరవైనది. విద్యావంతులైన వారిలో కొందరు కవిపోషకులైనారు. కొందరు కవితా రచనను కూడా చేపట్టారు.

కమ్మవారుగా ప్రసిద్ధిగన్న కాకతీయులు కవితారంగానికి ఎనలేని సేవ చేశారు. ఎందరో కవి పండితులను పోషించటమే కాక స్వయంగా కవితా రచన చేశారు. మొదటి ప్రతాపరుద్రుడు సంస్కృతాంధ్రాలలో 'నీతిసారము' అనే గ్రంథాన్ని వ్రాశాడు. రెండవ ప్రతాపరుద్రుడు సంస్కృతంలో 'యయాతి చరిత్ర' వంటి కొన్ని నాటకాలు వ్రాశాడు[7]. కాకతీయ గణపతి చక్రవర్తి సేనానులలో ఒకడు, కమ్మవారిలోని మల్లెల (మల్యాల) వారికి మూలపురుషుడని చెప్పబడుతున్న మల్యాల గుండడు కవి పోషకుడుగా కన్పిస్తాడు. ఇతడు 'అభినవ మయూరసూరి' అనే కవిని పోషించినట్లు

4 'భారతి' మాసపత్రిక, జూన్ 1970.

5 'భారతి' మాసపత్రిక, నవంబరు 1971.

6 కమ్మవారి చరిత్ర, కొత్త భావయ్యచౌదరి, 1939 ముద్రణ, మొదటి భాగము, పుటలు 87–90. క్రీ.శ. 946 నాటి కరీంనగర్ జిల్లా బొమ్మలమ్మగుట్ట శాసనంలో కన్నడ కవి పంపని సోదరుడు జినవల్లభుడు 'కమ్మ బ్రాహ్మణుడు'గా పేర్కొనబడ్డాడు. (మిసిమి మాసపత్రిక, నవంబరు 2010).

7 ఏకశిలా సాహిత్య సౌందర్యం (సం), కోవెల సుప్రసన్నాచార్య, పుటలు 99, 100.

తెలుస్తున్నది[8]. గండికోట ప్రభువులైన పెమ్మసానివారు ముడియం వేంకటరమణ కవి, చెన్నమరాజు చెన్నమరాజు, చిత్రకవి అనంతకవి అన్న కవులను పోషించారు. వీరిలో చెన్నమరాజు తిమ్మానాయుడుకు ఆప్తుడు, ముఖ్యమంత్రి. చిత్రకవి అనంతకవి "గండికోటాఖ్య దుర్గస్థలాధ్యక్షుడై పృథ్వివంతుకు నెక్కు శ్రీపెమ్మసాని చిన్నతిమ్మ క్షమాపాల శేఖరుండు గారవింపగ బహుమాన గౌరవమున మనిన ధన్యుడు". ఈ కవులు అనేక రచనలు చేసినా అందులో ఒక్క రచన కూడా పెమ్మసానివారికి అంకితంగా రచించబడకపోవటం విచారకరం. పెమ్మసానివారి బంధువులైన సాయపనేనివారు కవి పండిత పోషకులని దూపాటి కైఫీయతు చెపుతున్నది. 16వ శతాబ్దంలో నివసించిన పెమ్మసాని నరసింహనాయని పేర 'నరసింహభూపాలీయము' అన్న లక్షణ గ్రంథం రచించబడింది[9]. "కవిపుంగవుల చేత గణితంపు కృతి గాంచె వేడ్క వీరపనేని వేంకటాద్రి" అని చెప్పబడిన దానిని బట్టి వీరపనేని వేంకటాద్రి కృతి భర్త అని తెలుస్తున్నది కాని అతడికి కృతినిచ్చి ఆశ్రయం పొందిన కవి పేరు, ఆ కృతి పేరు తెలియరాలేదు. కొమ్మినేని దొర అన్న మరొక ప్రాచీన కమ్మ ప్రముఖుడు 'గజముఖోపాఖ్యానము' అన్న కావ్యానికి కృతిపతి అని కొత్త భావయ్యచౌదరి గారు వ్రాశారు[10]. వీరందరూ 18వ శతాబ్దికి ముందు ఉన్నవారే. వీరితో పాటు సాహిత్య సేవ చేసిన ఆనాటి కమ్మవారు అజ్ఞాతులై కాలగర్భంలో కలిసిపోయిన వారు ఎందరున్నారో! కాలగతికి తట్టుకొని నిలిచిన కొన్ని ప్రాచీన రచనల వలన కొందరి వివరాలు మాత్రం తెలుస్తున్నాయి.

18వ శతాబ్దంలో చల్లపల్లి జమీందారుగా ఉన్న యార్లగడ్డ కోదండరామన్న దేశాహి (1746–1791) గారు ముక్తేవి పెరుమాళ్ళయ్య, కాశీనాథుని మల్లనా రాధ్యుడు అన్న ఇద్దరు కవులను పోషించారు. కాని వారు దేశాహి గారికి ఏ కృతులను అంకితమిచ్చినట్లు కన్పించదు. పైవారిలో పెరుమాళ్ళయ్య గారు తపస్సంపన్నులు. 1765 ప్రాంతంలో నైజాం నవాబు నిజాం అలీ తన గుర్రపు దండుతో చల్లపల్లి జమీని దోచుకొనేందుకు వస్తున్నప్పుడు దేశాహిగారి అభ్యర్థన మేరకు పెరుమాళ్ళయ్య గారు శ్రీకాకుళ క్షేత్రానికి వచ్చి ఆ స్వామివారి సన్నిధిని గల శ్రీ ఆంజనేయస్వామివారి నుద్దేశించి 'శత్రుహంత! శ్రీ హనుమంతా!' అన్న మకుటంతో నూరు పద్యాలను

8 భారతి, మే 1970.

9 కమ్మవైభవం మాసపత్రిక, డిసెంబరు 2008.

10 కమ్మవారి చరిత్ర, కొత్త భావయ్యచౌదరి.

చెప్పగా నవాబు సైన్యాలపై పిడుగులు పడి ఎందరో సైనికులు చనిపోయారని, మిగిలిన దండుతో నవాబు తిరిగి వెళ్ళిపోయాడని జనశ్రుతి ఉన్నది. వాసిరెడ్డి చినరామలింగన్న (1725-60) దీవి రమణకవిని ఆదరించి అతడిచేత 'శృంగార ధామము' అన్న గ్రంథాన్ని వ్రాయించి మంగళగిరి నృసింహస్వామి పేర అంకితం గావించాడు. ఇంకా మంచెళ్ళ వాసుదేవకవిని కూడా ఆదరించి అతడు రచించిన 'గంధవహము' అన్న కావ్యాన్ని అంకితం పొందాడు. వాసిరెడ్డి వేంకటాద్రినాయని చిన ముత్తాత చంద్రమౌళి (1714-22) వేమనారాధ్యుల సంగమేశ్వరారాధ్యుని ఆదరించి అహల్యాసంక్రందన విలాసమును వ్రాయించి అంకితం పొందాడు.

19వ శతాబ్దంలో కమ్మవారనేకులు కవిపోషకులుగా ప్రసిద్ధికెక్కారు. వీరిలో వాసిరెడ్డివారు ప్రముఖులు. ముక్త్యాల జమీకి చెందిన వాసిరెడ్డి చినవేంకటాద్రి (1787-1828) తాతంభట్టు గురుమూర్తిశాస్త్రి అన్న కవిని పోషించి కృష్ణానదీ మాహాత్మ్యము అన్న కావ్యాన్ని వ్రాయించి భవానీముక్తేశ్వరస్వామివారికి అంకిత మిప్పించారు. (అమరవాది రామన అన్న అనంతరకాలపు కవి తన ద్రౌపదీ పరిణయము అన్న ప్రబంధములో 'భవ్య కృష్ణామహత్వంబను గ్రంథము గృతి నందుకొనియె నా క్షితివరుండు' అని చినవేంకటాద్రే కృతిభర్తగా పేర్కొన్నాడు). పై జమీకే చెందిన భవానీముక్తేశ్వరప్రసాద్ కామరాజు సుబ్బరాయకవిని ఆదరించి కాంచీ మాహాత్మ్యమును, అమరవాది రామయకవిని ఆదరించి ద్రౌపదీ పరిణయ మును వ్రాయించి అంకితం పొందాడు. ఈ అమరవాది రామనకవే అనంతర కాలంలో వాసిరెడ్డి వేంకటలక్ష్మీనరసింహనాయుడుకు 'వాసిరెడ్డీయము'ను వ్రాసి అంకితమిచ్చాడు.

ఇక వాసిరెడ్డి వేంకటాద్రినాయుడు పలువురు కవిపండితులను పోషించి వారికి అనేక బహుమానములిచ్చి సత్కారించాడు. కాని ఎవరి వలన కూడా ఒక్క కృతిని కూడా అంకితం పొందినట్లు కన్పించదు. ములుగు పాపయారాధ్యులు, దిట్టకవి రామచంద్రకవి, పట్టెం విరూపాక్షకవి, బుచ్చివెంకు, రాళ్ళబండి పట్టాభిరామకవి వంటి కవులు వీరి ఆస్థానంలో ఉండేవారు.

చల్లపల్లి జమీకి చెందిన యార్లగడ్డ రెండవ అంకినీడు బహద్దరు గారు కాసుల పురుషోత్తమకవిని పోషించారు. ఈ కవి హంసలదీవి వేణుగోపాల, ఆంధ్రనాయక, మానసబోధ, భక్తకల్పద్రుమ శతకములకు కర్త.

ఆ శతాబ్దంలోనే కమ్మవారు కవితా రచన వైపు కూడా మొగ్గు చూపించారు. పశ్చిమగోదావరి జిల్లా ఆచంట గ్రామానికి చెందిన మేకా బాపన్న మదనగోపాల శతకము, ఆచంట రామేశ్వర శతకములను వ్రాశాడు. చిత్తూరు జిల్లాకు చెందిన ఏనుగు లక్ష్మణచౌదరి వాలీశ్వర శతకం వ్రాశాడు. ఒంగోలు జిల్లాకు చెందిన నాగినేని వెంకటప్పయ్య అనేక రచనలు చేశాడు. ఈ కవితాసక్తి 19వ శతాబ్ది ఉత్తరార్ధంలో ప్రారంభమై 20వ శతాబ్ది ప్రథమార్ధంలో విస్తృతమైంది. లభించినంత వరకు ఆయా కవుల గూర్చి వివరించబడినది.

ఈ సందర్భంగా 20వ శతాబ్దంలో ఆంధ్ర సాహిత్యాభివృద్ధికి కమ్మవారు చేసిన కృషిని దిఙ్మాత్రంగానైనా ప్రస్తావించవలసి ఉంది.

ముక్త్యాల జమీకి చెందిన వాసిరెడ్డి చంద్రమౌళీశ్వరప్రసాద్ విశ్వనాథవారి రామాయణ కల్పవృక్షానికి తొలి శ్రోత. శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రిగారి వేదాద్రి మాహాత్మ్యము, శ్రీకృష్ణభారతములకు కృతిపతి. ముక్త్యాలలో మాహిష్మతీ ముద్రాక్షర శాలను నెలకొల్పి ఉద్భటారాధ్య చరిత్ర, నాచికేతూపాఖ్యానము వంటి ప్రాచీన కావ్యాలనే కాక పైన పేర్కొన్న కృష్ణానదీ మాహాత్మ్యము, ద్రౌపదీ పరిణయము, కాంచీ మాహాత్మ్యము, రామాయణ కల్పవృక్షములను ప్రకటించారు. సరస్వతి అన్న సాహిత్య మాసపత్రికను నడిపారు.

చల్లపల్లి జమీకి చెందిన యార్లగడ్డ శివరామప్రసాద్ గారు తిరుపతి వేంకట కవులను, కొప్పరపు సోదర కవులను సన్మానించారు. జమ్మలమడక మాధవరామ శర్మగారి ఆంధ్రప్రతాపరుద్రీయము, తుమ్మల సీతారామమూర్తిగారి రాష్ట్రగానానికి కృతిపతులు. తుమ్మలవారికి, వడ్లమూడి గోపాలకృష్ణయ్యగారికి స్వయంగా గండపెండేరములను తొడిగారు.

కపిలేశ్వరపురానికి చెందిన బలుసు బుచ్చిసర్వారాయుడుగారు చింతలపూడి ఎల్లన రాధామాధవ కావ్యాన్ని, రుద్రకవి సుగ్రీవవిజయ యక్షగానాన్ని ప్రకటించటమే కాక ఆంధ్రకవితరంగిణి కర్తలైన చాగంటి శేషయ్యగారిని ప్రోత్సహించి ఆదరించారు.

తణుకుకు చెందిన ముళ్ళపూడి తిమ్మరాజుగారు కాకినాడ ఆంధ్ర సాహిత్య పరిషత్తు, రాజమండ్రి ఆంధ్రేతిహాస పరిశోధక మండలి, గౌతమీ గ్రంథాలయము, వేటపాలెం సారస్వతనికేతనము వంటి సంస్థలకు పోషకులు. ఎందరో కవి పండితులను ప్రోత్సహించి సుమారు 15 గ్రంథాలకు కృతిపతులైనారు. రాయల

ప్రెస్‌ను స్థాపించి ఎన్నో ప్రాచీన, అధునాతన గ్రంథాలను ప్రకటించారు. ఆంధ్ర భోజ, సాహితీవల్లభ బిరుదాంకితులు.

ఉమ్మడి మద్రాసు రాష్ట్రానికి తాత్కాలిక గవర్నరుగా పనిచేసిన కూర్మా వెంకటరెడ్డి నాయుడుగారు శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రిగారి అచ్చాంధ్రనిరోష్ఠ్య నిర్వచన హరిశ్చంద్ర చరిత్రకు కృతిపతులు.

20వ శతాబ్దంలోనే – ముఖ్యంగా ఆ శతాబ్ది పూర్వార్ధంలో కమ్మవారి సాహిత్య కృషి పరాకాష్ఠకు చేరింది. వివిధ సాహిత్య ప్రక్రియలలోను, వివిధ సాహిత్య మార్గాల లోను విశేష కృషి చేసి ప్రశంసార్హులైనారు.

తెలుగు కవితారంగానికి కమ్మవారు చేసిన, చేస్తున్న సేవను నా శక్తిమేరకు సమీకరించి ఈ గ్రంథరూపంలో పాఠకులకు అందిస్తున్నాను.

ఎన్నో ప్రాచీన గ్రంథాలు ముద్రితములైనప్పటికి వాటిని నేను సంపాదించలేక పోయినందువలన ఆయా కవిపోషకులు, కవులను గురించిన సమాచారాన్ని అందించలేకపోతున్నాను.

ఆంధ్ర సాహిత్యాభిమానులు నా ఈ కృషిని సమాదరింతురుగాక!

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1169**

* * *